

ఏదో ఒకరోజు నా భారతదేశ ప్రజలు ఓటు విలువ తెలుసుకొని రాజ్యాధికారం సాధించిన రోజు నేను రాసిన రాజ్యాంగంలోని గొప్పతనం తెలుస్తుంది.
డా. బి. ఆర్. అంబేద్కర్


# జన స్వరం

పాతికేళ్ళ భవిష్యత్తు కోసం ...

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 01 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 14-07-2020 ) పేజీలు : 6

/ JanaswaramNEWS 9642067900


## మానవత్వం చాటుకున్న పిఠాపురం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి

పిఠాపురం ( జనస్వరం ) : ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపరేషన్ చేయించి తన మానవత్వాన్ని చాటుకున్న పిఠాపురం ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి మాకినీడి శేషకుమారి. వివరాల్లోకి వెళ్తే పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో సురేష్ (22) గత ఆరునెలలుగా పెద్ద పేగుకి సంబంధించి వ్యాధితో బాధపడుతున్నాడు. సురేష్ కుటుంబ పరిస్థితి మరి దారుణంగా ఉండడం చేత ఆపరేషన్ చేయించుకోలేని పరిస్థితి దాపరించింది. ఆర్థిక స్థోమత లేక, వైద్యం చేయించుకోలేక రోజురోజుకి ఆరోగ్యం క్షీణిస్తోంది. స్థానిక జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జ్ మాకినీడు శేషకుమారి దృష్టికి తీసుకువచ్చారు. శేషకుమారి గారు వెంటనే స్పందించి ఆపరేషన్ కు అయ్యే ఖర్చు తానే భరించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిర్మాణాలు

కిర్లంపూడి ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం, సోమరాయణం పేట, గ్రామాలలో ఏలేరు నదిలో ఇసుక అక్రమ రవాణా నిలుపుదల మరియు రైతులకు సాగునీరు పూర్తి స్థాయిలో వెళ్లకుండా ఇసుక అక్రమ రవాణా చేయడానికి ప్రధాన కాలువలో బ్రిడ్ రెగ్యులేటర్ కు అతి సమీపంలో తూరలు, ఇసుక బస్తాలు, తాటిచెట్లు వేశారని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యను స్థానిక జనసేన ఇంఛార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. పాఠం శెట్టి సూర్య చంద్ర గారు ఆ ప్రాంతాన్ని పరిశీలించి వాటికి సంబంధించిన ఫోటోలు తీసుకొని స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో అర్జీ ఇచ్చారు. దీనిపై ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం బాధాకరం.

# జనసేన ఖాతాలో మరో విజయం

» నాలుగు నెలలుగా నిలిచిపోయిన ' లా నేస్తం' పథకం
» న్యాయవాదులను ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి



అమరావతి ( జనస్వరం ) : జనసేన పార్టీ అధికారంలో లేకపోయిన తన గళాన్ని ఎపుడూ ప్రజల పక్షాన వినిపిస్తూనే ఉంది. గత కాలంలో కూడా అనేక సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా పోరాడటం చూశాం. తాజాగా ఇపుడు ఈ లాక్ డౌన్ పరిస్థితులలో ప్రభుత్వం గత నాలుగు నెలలుగా 'లా నేస్తం' పథకాన్ని కొనసాగించడం లేదని న్యాయవాదులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు.

( మిగతా 3 లో )

## రాజధాని రైతుల త్యాగాలు వృథాకానీయం. - జనసేన



అమరావతి ( జనస్వరం ) : గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సాక్షిగా ప్రజా ప్రతినిధులు అందరూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయించుకున్నారు. అపుడు స్వచ్ఛందంగా అమరావతి ప్రాంత రైతులు 34 వేల ఎకరాల పంట భూమిని రాజధానిని అభివృద్ధి చేయడానికి ఇచ్చారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారం రాగానే మూడు రాజధానుల నిర్ణయాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అమరావతి రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాజధానిగా అమరావతిగా పరిరక్షించుకునేందుకు రైతులు, రైతు కూలీలు, మహిళలు 200 రోజుల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ( మిగతా 4 లో )

## తమ సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరిన ప్రైవేట్ టీచర్ల యూనియన్ సంఘం



భీమిలి ( జనస్వరం ) : ఈ కరోనా వైరస్ మహమ్మారి వల్ల చాలా మంది బతుకులు రోడ్డున పడ్డాయి. కొందరు మానసిక ఒత్తిడికి గురయ్యి ఆవేదన చెందే వారు కొందరు అయితే, మరి కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ టీచర్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. యాజమాన్యాలు జీతాలు చెల్లించలేక చాలా మందిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని ప్రైవేట్ టీచర్ల యూనియన్ సంఘం సభ్యులు భీమిలి ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి సందీప్ పంచకర్ల గారికి వినతి పత్రం అందించారు. ఈ విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## దుబాయి నుంచి జనసేన ప్రత్యేక విమానం

* 172 మంది ఎన్నారైలు స్వదేశానికి



మిగతా 5 లో

కువైట్ (జనస్వరం): కరోనా సంక్షోభం కారణంగా ఉద్యోగాలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రవాసాంధ్రులను స్వదేశానికి చేర్చడానికి జనసేన పార్టీ ముందుకొచ్చింది. ఈ మేరకు 172 మంది ప్రవాసాంధ్రులతో కూడిన ప్రత్యేక విమానం దుబాయి నుంచి విశాఖపట్నం కు వచ్చింది. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఇండిగో ఎయిర్ లైన్స్ తో మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే టికెట్లు ఇవ్వడం జరిగింది. టికెట్ కొనలేని స్థోమత ఉన్నవాళ్లకి ఉచిత టికెట్లు ఇచ్చామని చెప్పారు.

## చాతుర్మాస్య దీక్షలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు



న్యూస్ ( జనస్వరం ) : ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి మానవ ప్రపంచాన్ని పట్టి పీడిస్తోంది. కోట్ల సంఖ్యలో ఈ కరోనా వైరస్ బారిన పడగా, లక్షల్లో ప్రాణాలు కోల్పోవడం చూస్తున్నాం. మానవాళి క్షేమాన్ని ముఖ్యంగా తెలుగు ప్రజలకు ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సును కాంక్షిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చాతుర్మాస్య దీక్షను చేపట్టారు. శుభ ప్రదమైన తొలి ఏకాదశి రోజు, అలాగే శాస్త్రం ప్రకారం ఆషాడ శుక్ల ఏకాదశి రోజు కావడం పుణ్య ప్రదమైన రోజు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు తొలి ఏకాదశి రోజున చాతుర్మాస్య దీక్ష ప్రారంభించి, కార్తీక శుక్ల ఏకాదశి నాడు పూర్ణాహుతితో దీక్ష విరమించడం జరుగుతుంది. ఆషాడం, శ్రావణం, భాద్రపదం, అశ్వీయుజ మాసం కలిపి నాలుగు మాసాల పాటు ఈ దీక్ష కొనసాగుతుంది. ( మిగతా 4 లో )

సంపాదకీయం

# 'రాయల' సీమను రాళ్ళ సీమగా మార్చింది ఎవరు ???

నిరంతరం కరువు కాటకాలతో అలమటిస్తున్న రాయలసీమ ప్రజలు గుక్కెడు నీటి కోసం ఆకాశం వైపు, పిటికెడు ముద్ద కోసం పండించే నేల వైపు చూడాల్సిన రోజులు ఎదురవుతున్నాయి. తమ ఆశలు నెరవేరుస్తారని ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలకు పాలక పక్షము, ప్రతి పక్షము, ఇతర రాజకీయ పార్టీల చేతిలోను మరియు ఇటు వైపుగా ప్రకృతి చేతిలోనూ గత కొన్ని వందల సంవత్సరాలుగా మోసపోతూనే ఉన్నారు. రాయలసీమ నుంచి రాజ్యాధికారులుగా ఎదిగిన వాళ్ళు ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం.




రాయలసీమ ప్రజలు గత కొన్ని వందల సంవత్సరాల నుంచి, అయితే అతివృష్టి లేదా అనావృష్టి బారిన పడడం లేదా అసలు వర్షమే లేకుండా బతుకుతున్న రోజులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తమ స్వప్రయోజనాలే పరమావధిగా పాలకులు ఈ సీమపై సవతి ప్రేమ చూపిస్తూ అన్నీ రంగాలలో అణగదొక్కి, చివరకి తాగు నీటికి కూడా కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే రాయలసీమ ఎంత వెనుకబడిందో అర్థం చేసుకోవచ్చు. పదిమందికి అన్నం పెట్టె రైతులు కూడా ఇపుడు తమ తమ పొట్టకూటి కోసం తదితర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. నాటి రాయల కాలం నాటి రాయలసీమలో రత్నాలు రాశులుగా పోసిన నేల. కానీ, నేటి రాయలసీమ రాళ్ళు, రప్పలతో కూడుకున్న నేలను చూడాల్సి వస్తోంది. ఈ పరిస్థితి రావడానికి సీమ ప్రజలు రాజకీయ నాయకుల చేతిలో మోసపోయ్యారా? లేక సీమను ప్రకృతి నాశనం చేసిందా?, లేక సీమ ప్రజలే తమ పౌరుషాలతో ఫ్యాక్షనిజం చేసి నాశనం చేసుకున్నారా? లేక వనరులుండి ఉపయోగించుకోలేక ప్రభుత్వాలు, మేధావులు, యువత వెనుకబడిపొయ్యారా?

### రాజకీయ కోణం దృష్ట్యా ::

70 ఏళ్ల స్వాతంత్రంలో దాదాపు రాయలసీమ నుంచి గద్దెనెక్కిన రాజకీయ నాయకులు స్వార్థంతో తమ ఎదుగుదల చూసుకున్నారే తప్పా, వెనుకబడిన, దీనావస్థితిలో ఉన్న సీమ ప్రాంతాన్ని మచ్చుకైనా గుర్తించుకోలేదు. రాయలసీమ నుంచి 7 మంది ముఖ్యమంత్రులు సింహాసనాన్ని అధిరోహించారే గానీ, తమ ప్రాంత అభివృద్ధి గురించి ఏనాడూ గుర్తించుకోలేకపోయారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన ప్రారంభ కాలం నుంచి ఇప్పటివరకు ముప్పావు వంతుపాలానాధికారాన్నిరాయలసీమనాయకులే అనుభవించారు అనడంలో సందేహం లేదు. సీమ ప్రాంతం నుంచి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మంత్రులు అయినవారు ఉన్నారు. వారు తమ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించారా లేక అభివృద్ధి చేయకుండా తమ వెనుక ఏదైనా రాజకీయ శక్తులు ఆపాయా? ఆ పెరుమాళ్లకే ఎరుక.. రాయలసీమ అభివృద్ధికి రాజకీయ నాయకులు ఉన్న అవకాశాన్ని వినియోగించుకోలేదు అని చెప్పటానికి చక్కటి ఉదాహరణే శ్రీ భాగ్ ఒడంబడిక (పెద్ద మనుషుల ఒప్పందం). మద్రాసు నుండి విడిపోయిన గ్రేటర్ రాయలసీమను ఆంధ్రాలో కలపడానికి మరియు రాయలసీమ అభివృద్ధికి చేపట్టడానికి కొంత మంది పెద్ద మనుషులు తీసుకున్న నిర్ణయమే " శ్రీ భాగ్ ఒడంబడిక ". ఈ ఒప్పందం 16 నవంబర్ 1937 లో జరిగింది. ఇందులోని ప్రధానాంశాలు.

1. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటయ్యాక రాజధాని లేదా హైకోర్ట్ రాయలసీమలో నిర్మించాలి.
2. కృష్ణా, తుంగభద్ర జలాలలో ప్రథమ ప్రాధాన్యత రాయలసీమకు ఇవ్వడం.
3. రాయలసీమలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం.
4. శాసనసభలలో ఇరు ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం.

ఒక్కసారి పై విషయాలను మనం గమనిస్తే కర్నూలును రాజధానిగా కొంతకాలం మాత్రమే ఉంచి మరొక చోటికి తరలించారు. ఉన్న రాజధానిని పోగొట్టుకోవడమే కాకుండా రాజధానికి సమానంగా మరొక నగరాన్ని రాయలసీమలో అభివృద్ధి చేయలేకపోయారు. ఇక నీటి జలాల విషయానికొస్తే అరకొర నీటి పారుదల మాత్రమే కళ్ల ముందు కనిపిస్తోంది. రాయలసీమలో ఉన్నటువంటి పెన్నా నది ఇంతవరకు వరదలు పారడం చూడనేలేదు. ఇక రాయలసీమలో విశ్వవిద్యాలయాలు ఉన్న వాటి అభివృద్ధి అంతంత మాత్రమే. శాసనసభలో సంఖ్యారీత్యా ప్రాబల్యం తక్కువగా ఉన్నా, అధికార శాసనం మాత్రం సీమ నాయకులదే ఎక్కువ అని చెప్పుకున్నా, వీరు రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడలేదనే అర్థం అవుతోంది. కొన్ని కారణాల రీత్యా రాజకీయ నాయకుల స్వార్థం వల్ల రాయలసీమ వెనుకబడిందని చెప్పుకోవడంలో సందేహమే లేదు.

### ప్రకృతి వైపరీత్యా దృష్ట్యా ::

రాయలసీమలో కాసులు కురిపించే వనరు సంపద ఎంతా ఉందో, అంతే మొత్తంగా నాశనం చేసే వనరు సంపద కూడా ఉంది. ప్రపంచంలో దొరకనటువంటి ఎర్రచందనం నల్లమల అడవుల్లో దొరుకుతున్నా, కాసుల కోసం పచ్చదనాన్ని నాశనం చేయలేము. అలాగే కాసులు పుట్టించే మైనింగ్ భూములు ఉన్నా, వాటిని తవ్వి రాయలసీమను అనారోగ్య బారిన పడవేయలేము. అలాగని స్వచ్ఛమైన పంటలు పండిద్దాము అంటే వర్షాభావం కూడా అతి తక్కువలో తక్కువగా ఉంటుంది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం రెండో స్థానం అనంతపురం జిల్లా ఉందంటే వర్షాభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయలసీమ మొత్తం అడవులతోనూ, కొండ గుట్టలతోనూ, పంటలు పండించడానికి వీలు కానీ ఎర్ర, నల్ల నేలలు ఉండడం కూడా ఒకింత దురదృష్టకరమే. ఈవిధంగా కూడా రాయలసీమ వెనుకబాటుతనానికి ప్రకృతి వైపరీత్యం ఒక కారణం కావొచ్చు.

### ప్రజల దృష్ట్యా ::

రాయలసీమలో ఒకానొక కాలంలో ఒకపూటి ముద్ద కోసం చేత్తో కత్తి బట్టారు. కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాలకోసం, పౌరుషాల కోసం ఏమి తెలియని అభాగ్యులకు ఒక చేతిలో ముద్ద పెట్టి, మరొక చేతిలో కత్తి పట్టడం నేర్పించారు. ఆ కరువు కాటకాల సమయానికి ముద్ద కోసం కత్తి పట్టక తప్పలేదు, రక్తపాతం ఆపనూ లేదు. కడుపు నింపుకోవడం కోసం పట్టిన కత్తి ఇపుడు పౌరుషాలకు, ఉద్రేకాలకు దారి తీసేలా రక్తపాతం సృష్టించింది. కాలానుగుణంతో పాటు ఫ్యాక్షనిజం తగ్గినా, బయటి వ్యక్తులు సీమ ప్రజల్ని భయంగా చూడడం ఇప్పటికీ ఉంది. రాయలసీమలో ఇప్పుడు లేని ఫ్యాక్షనిజాన్ని సినిమాలలో భయంకరంగా, రక్తపాతం ద్రవించేలా, హింసను సృష్టించేలా సినిమాలు తీయడం వల్లనేమో ఇప్పటికీ రాయలసీమలో లేని ఫ్యాక్షనిజాన్ని ఉన్నట్టుగా అపోహపడుతూ భయపడుతున్నారు. కానీ, దురదృష్టావశాత్తు రాయలసీమలో కొంత మేర ఫ్యాక్షనిజం ఏర్పడడం వల్ల అభివృద్ధిని కొన్ని సంవత్సరాలు వెనుకపడేలా చేసిందని చెప్పుకోవచ్చు.

### యువత,మేధావి,ప్రభుత్వాల దృష్ట్యా::

కొన్ని సర్వేల ప్రకారం రాయలసీమలో నిరుద్యోగిత రేటు 72% శాతం గాను, అక్షరాస్యత రేటు 67% వద్ద ఉంది. యువత కూడా చాలా వరకూ తమ విద్య అభ్యసించడం అయిపోగానే ఉద్యోగాల వేటలో పడుతున్నారు. కానీ, చాలా వరకూ పారిశ్రామికవేత్తల్గా ఎదగలేకపోతున్నారు. ప్రభుత్వాలు, నాయకులు విఫలం అయితే ప్రశ్నించాల్సిన రాయలసీమ మేధావులు కూడా మూగబోతున్నట్టు అనిపిస్తోంది. వారి మౌనం వెనుక కొన్ని రాజకీయ ఒత్తిళ్ళు ఉండచ్చు, ఉండకపోవచ్చును. ఇపుడు జరిగే కొన్ని అనార్థాలకు మేధావులు ప్రశ్నించకపోతే మరో ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం కోసం ఉద్యమాలు తప్పవేమో అనిపిస్తుంది. ప్రభుత్వాలు కూడా వలసలు ఆపి, వలసదారులకు సరియైన ప్రోత్సాహకం అందించడంలో విఫలం అయ్యాయని చెప్పుకోవచ్చు. యువతకు పారిశ్రామికంగా ఎదుగదల, రైతులకు సబ్సిడీల ద్వారా కొత్తరకం పంటలను పరిచయం చేయడం, స్త్రీలకు కుటీర పరిశ్రమలు అందించకపోవడం వల్ల కూడా రాయలసీమ కాస్త వెనుకబడిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి, ప్రజల జీవనాధారంగా పారిశ్రామికం పెంపొందించి రాయలసీమ అభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటున్నాను.

~ నరేష్ సాకే

## కోవిడ్-19-ప్లాస్మా చికిత్స-దాని ఉపయోగం - మన సామాజిక బాధ్యత.

### ప్లాస్మా థెరపీ అంటే ఏమిటి?

కరోనా వైరస్ బారిన పడి కోలుకున్న వ్యక్తుల రక్తంలో ఆ వైరస్ మీద ఎలా పోరాడాలో తెలిసిన యాంటీ బాడీస్ ఉంటాయి. ఈ రక్తాన్ని కొత్తగా కరోనా వైరస్ బారిన పడి, దానితో పోరాడుతున్న రోగులకు ఇచ్చినపుడు అప్పటికే ఆ వైరస్ తో ఎలా పోరాడాలో తెలిసిన యాంటీ బాడీస్ వైరస్ మీద పోరాడి ఆ రోగిని క్లిష్ట పరిస్థితుల నుంచి బయట పడేస్తుంది.

### ఈ ప్లాస్మా చికిత్స ఎంతవరకు పని చేస్తుంది?

ఈ ప్లాస్మా చికిత్సని గతంలో SARS, H1N1, Ebola వంటి వ్యాధుల చికిత్సల్లో విజయవంతంగా వాడటంజరిగింది.ప్రపంచవ్యాప్తంగా కరోనాలక్షణాలు ఉన్న రోగుల మీద జరుగుతున్న,జరిగిన పరిశోధనల్లో ఈ ప్లాస్మా చికిత్స సమర్థవంతమైన,సురక్షిత చికిత్స అన్న ఫలితాలు వస్తున్నాయి.ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యేంద్ర జైన్ గారు స్వయంగా ఈ ప్లాస్మా థెరపీ ద్వారా కోలుకున్నారు.

### ప్లాస్మా చికిత్స ఎవరికి అవసరం పడుతుంది?

భారత ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారు విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఆక్సిజన్ అవసరం ఎక్కువగా ఉన్నవారికి, స్టెరాయిడ్లు వాడినా ఆరోగ్యం మెరుగు పడని వారికి ఈ ప్లాస్మా థెరపీని ఇవ్వవచ్చు.

### ప్లాస్మా దానం చేయడానికి ఎవరు అర్హులు ?

అప్పుడే కరోనా బారిన పడి కోలుకున్న వ్యక్తులు ఈ ప్లాస్మా దానానికి అర్హులు. అయితే దాత యొక్క బ్లడ్ గ్రూప్, పేషెంట్ బ్లడ్ గ్రూప్ సరిపోవాలి. దానం చేసే వారికి ఇతర వ్యాధులు ఉండకూడదు. రక్తంలో హీమోగ్లోబిన్ కూడా సరిపడా ఉండాలి.

### ఎంత రక్తం ఇవ్వవలసి ఉంటుంది ?

సాధారణంగా రోగికి 200ml ప్లాస్మాని ఒకటే మోతాదు ని 2 గంటల పాటు ఎక్కిస్తారు. దానం చేయాలి అనుకునే వాళ్ళ దగ్గరనుంచి 350-400 ml రక్తం తీసుకోవడం జరుగుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన మనకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు.

### మన సామాజిక బాధ్యత ఏమిటి?

ఇప్పటికే చాలాచోట్ల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కోవిడ్ నుంచి కోలుకున్న వారినుంచి రక్తం సేకరించి "ప్లాస్మా బ్యాంక్" లు ఏర్పాటు చేశారు. అలాంటి వారికి మనం స్వచ్ఛందంగా ప్లాస్మా ఇవ్వడమే మన సామాజిక బాధ్యత.

"అందరికోసం ఆలోచిద్దాం. బ్రతుకుదాం, బ్రతికిద్దాం"


~ డా. ఏవియస్ రెడ్డి

## జనసేన ఖాతాలో మరో విజయం

(మొదటి పేజీ తరువాయి )


జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5 వేలు ఇచ్చే 'లా నేస్తం' పథకం కొనసాగి ఉంటే వారికి ఈ కష్ట కాలంలో భరోసా లభించేది. ఈ కరోనా విపత్కర సమయంలో క్లయింట్ల నుంచి ఫీజులు వచ్చే మార్గం లేకపోవడంతో న్యాయవాదులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి జూనియర్, సీనియర్ అనే బేధం లేకుండా అందరికీ ఆరునెలల పాటు నెలకు రూ.10వేల రూపాయలు ఆర్థిక భృతి ఇవ్వాలని మరియు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని కోరారు. అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధికి సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కరోనా ప్రభావంతో మేజిస్ట్రేట్ కోర్టు నుంచి ఉన్నత న్యాయస్థానం వరకూ విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన విజ్ఞప్తిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్థిక భృతిని న్యాయవాదులకు చెల్లించేందుకు ముందుకొచ్చింది. జూనియర్ న్యాయవాదులకు 'వైయస్సార్ లా నేస్తం' పథకం కింద నెలకు రూ.5 వేల రూపాయలు భృతి చెల్లిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి నెలకు 1,982 మందికి రూ.99.10 లక్షలు, ఏప్రిల్ నెలకు 1,958 మందికి రూ.97.90 లక్షలు, మే నెలకు 1,946 మందికి రూ.96.40 లక్షలు రూపాయల నిధులను విడుదల చేసింది. జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ తరుపున శాంతి ప్రసాద్ సింగలూరి గారు పవన్ కళ్యాణ్ గారికి అభినందనలు తెలుపుతూ, న్యాయవాద సంక్షేమ నిధికి రూ.100 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్ఫూర్తి ప్రదాత వనజీవి శ్రీ రామయ్య గారు



న్యూస్ ( జనస్వరం ) : ఒకటి కాదు రెండు కాదు ఇప్పటి వరకూ కోటికి పైగా మొక్కలు నాటిన పుడమి పుత్రుడు శ్రీ దరిపెల్లి రామయ్య గారు. దాదాపుగా 60 సంవత్సరాల నుంచి నిస్వార్థంతో పెంచిన వన మొక్కలే తనని పద్మశ్రీ అందుకునేంతగా చేశాయి. తన నలుగురు మనువరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టాడంటే తనకు మొక్కల మీద ఎంత ప్రేమో తెలుస్తోంది. అటువంటి స్ఫూర్తిప్రదాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి మంచిగా చెప్తూ, పర్యావరణం మీద తీసుకొనే శ్రద్ధ, జనసేన సిద్ధాంతాలలో పర్యావరణం పరిరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వడాన్ని కొనియాడారు. ఇలాగే ముందుకు సాగాలని పర్యావరణం మీద ప్రజలకు మరింత అవగాహన వచ్చేలా ప్రేరేపించాలని పవన్ కళ్యాణ్ కు సూచించారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ దీర్ఘాయుడిగా తన సేవలను కొనసాగాలని కోరుకున్నారు. వనజీవి రామయ్య గారి ఆశయాలను జనసేన పార్టీ మరింత ముందుకు తీసుకెళ్లెలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. డొక్కా సీతమ్మ పేరు మీద ఆహార శిబిరాలు ఎలా ఏర్పాటు చేశామో అలాగే, వనజీవి రామయ్య గారి పేరు మీద పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై అవగాహన కల్పిస్తామని పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు.

## వృద్ధ పురోహితుడికి సాయం చేసిన డా. సందీప్ పంచకర్ల



భీమిలి ( జనస్వరం ) : ఈ కరోనా కష్ట కాలంలో అందరి జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. దేవాలయాల ఆలయాలు మూసుకోవడంతో పురోహితుల జీవితాలు కూడా నిరర్ధకంగా మారాయి. భీమిలి ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి ఇంటి దగ్గరకు బిక్షాటన కోసం వచ్చిన వృద్ధ పురోహితుడిని సత్కరించి తగినంత సహాయం చేసి ఏమైనా సహాయం కావాలంటే మళ్ళీ తనను సంప్రదించమని ఇంటికి పంపించాడు.

## రోడ్డు సమస్యను తీర్చండి...

కదిరి ( జనస్వరం) : అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను కు మూడు కిలోమీటర్ల దూరంలో వుండే వులింజల వారి పల్లి, గౌడ్ చెరువుపల్లి గ్రామాలకు ఇంతవరకు సరైన రోడ్డు లేనందువలన, దానికి గాను కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సందర్శించడం జరిగింది. గ్రామస్తులు మాట్లాడుతూ మా ఊరికి రోడ్డు లేదు, వర్షాకాలం వస్తే వర్షంలో ఎవరికైనా జబ్బు చేసినా, గర్భవతులను 108 మా ఊరిలో కి రానందున వారిని దాదాపు ఒక కిలోమీటర్ మేము చేతుల మీద ఎత్తుకొని వెళ్లాలి అని చెప్పి బాధ పడ్డారు. గతంలో ఎంత మంది ఎమ్మెల్యేలు వచ్చిన మాకు మాత్రం రోడ్డు వేయలేదని చెప్పారు. వారికి జనసేన పార్టీ ఈరోడ్డు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ రోడ్డు సమస్యపై అవసరం అయితే ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి సిద్ధమని కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## సోషల్ మీడియా వేదికగా గుండె వ్యాధి బాధితునికి జనసైనికుల ఆర్థిక సహాయం

న్యూస్ ( జనస్వరం) : సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా జనసైనికులు ఒక గ్రూపుగా తయారయ్యి గుండె వ్యాధితో బాధపడుతున్న శోభన్ గిరికు దాదాపుగా రూ.70 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడలో ఉంటున్న శోభన్ గిరి గత కొన్ని నెలలుగా గుండె సంబధిత వ్యాధి మరియు పక్షవాతంతో బాధపడుతున్నాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలు మరియు ఇద్దరు మగ పిల్లలు. కుటుంబ పోషణ భారం అవడంతో జనసైనికులను ఆశ్రయించాడు. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయడానికి ముందుంటారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరంభించిన అంబులెన్సులను మనస్ఫూర్తిగా అభినందించిన పవన్ కళ్యాణ్

న్యూస్ ( జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కరోనా విపత్కర సమయంలో మంచి పనిగా భావిస్తూ 1088 అంబులెన్స్ ( 104 & 108 ) లను ప్రారంభించడం జరిగింది. " ఆం. ప్ర గౌరవ ముఖ్యమంత్రి - శ్రీ జగన్ రెడ్డి గారు, అత్యవసర సేవల్ని అందించే అంబులెన్సులని, ప్రస్తుతం ఉన్న అత్యవసర పరిస్థితుల్లో ఆరంభించడం - అభినందనీయం. అలాగే గత మూడు నెలలుగా కరోనా టెస్టుల విషయంలో, ఏమాత్రం అలసత్వం వహించకుండా, ప్రభుత్వం పనిచేస్తున్న తీరు అభినందనీయం" అని వ్యక్తపరిచారు.

## ప్రజా సమస్యలపై పోరాటమే జనసేన ప్రథమ కర్తవ్యం



చిత్తూరు ( జనస్వరం) : పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ప్రజా సమస్యల మీద పోరాడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించడమే ప్రథమ కర్తవ్యంగా తంబళ్లపల్లి జనసేన నడుస్తోంది. తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దతిప్ప సముద్రం మండలంలోని పలు గ్రామాలలో తీవ్ర నీటి సమస్య ఉందని జనసేన పార్టీ దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన జనసేన నాయకులు స్థానిక ఎంపిడివో గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఎంపిడివో మేడం గారు వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.




ఎం పి డి ఓ గారు వెంటనే స్పందించి నీళ్ళు తోసే కాంట్రాక్ట్ తీసుకున్నా ట్రాక్టర్స్ ఓనర్స్ అందరిని పిలిపించి ఎందుకు నీళ్లు తోలడం లేదని ప్రశ్నించి చీవాట్లు పెట్టి వెంటనే సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేష్ యాదవ్,అశోక్ కుమార్,నవీన్,ప్రదీప్,అరుణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పేరిట తల్లిదండ్రులను పీడిస్తున్న ప్రవేట్ కాలేజీల ఆగడాలను అడ్డుకోవాలి

అనంతపురం ( జనస్వరం) : అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఆన్లైన్ క్లాసులు నిర్వహించి ఫీజులు కట్టమని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను పీడిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన అనంతపురం భగత్ సింగ్ విద్యార్థి విభాగం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రవేట్ విద్యాసంస్థలు భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఫీజులకు ప్రాధాన్యత ఇస్తూ తల్లిదండ్రుల మీద భారం వేయడం సరికాదని డిఈఓ కు వివరించారు.



ఫీజులకు చెక్ పెట్టె విధంగా విద్యాశాఖ ఆన్లైన్ తరగతుల పేరిట ఫీజులు దండుకోవడానికి వీలు లేదని స్పష్టము చేయగా, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఏ విధముగా బలవంతపు వసూలు చేస్తారని విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమీషన్ ఆగ్రహం వ్యక్తం చేయగా ఓ సర్క్యులర్, ఓ పేపర్ ప్రకటనకు పరిమితం కాకుండా ఫీజులు చలాయిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి విపత్కర సమయంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ప్రవేట్ విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరియు ప్రవేట్ విద్యాసంస్థలకు విధివిధానాలు జారీ చేయవలసిందిగా జనసేన పార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగము తరపున డిమాండు చేయడం జరిగింది.

## రాజధాని రైతుల త్యాగాలు వృథాకానీయం.

( మెదటి పేజీ తరువాయి )

రాజధానిగా అమరావతి ఉండాలని సాగుతున్న ఆ పోరాటానికి జనసేన పార్టీ సంఘీభావం ఉంటుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు అమరావతి రైతులకు భరోసా ఇచ్చారు. భూములు ఇచ్చింది ఒక వ్యక్తికో, ఒక పార్టీకో కాదు... ఒక ప్రభుత్వానికి ఇచ్చారన్నా విషయం గుర్తుపెట్టుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతే కాకుండా రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలు విషయంలో కూడా అలసత్వం వహించడం సరికాదన్నారు. ఈ ఏప్రిల్ మాసంలో అందాల్సిన కౌలు ఇప్పటివరకూ ఇవ్వకపోవడం రైతులను వేదనకు గురి చేయడమే అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి, ప్రతి ప్రాంతం అభివృద్ధి చేయాలి, అంతే తప్ప రాజధానిని మూడు ముక్కలు చేయడం ద్వారా అభివృద్ధి వికేంద్రీకరణ అయినట్లు కాదని తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రిపై ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో బేధాలు సృష్టిస్తారా ?

విజయవాడ ( జనస్వరం ) : ఇంద్ర కీలాద్రి పై కొలువున్న అమ్మవారి ఆలయంలో పదేళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ కరోనా విపత్కర సమయంలో కొందరికే మాత్రమే పని కల్పించి, మరి కొందరికి పని లేకుండా చేస్తున్న తీరు బాధాకరం. దేశ వ్యాప్తంగా ఆలయాలు మూసివుండడాన్ని మనం చూస్తున్నాం. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విధులకు దూరం చేసి, ఆ ఆలయాన్ని పునఃప్రారంభించి కొందరిని మాత్రమే విధుల్లోకి తీసుకోవడం ఒకింత ఆశ్చర్యమే. దేవాలయాల్లో ఉద్యోగులు అందరూ సమానమే. కొందరిని విధుల్లోకి తీసుకొని, మరి కొందరిని పక్కన పెట్టడం వారిలో బేధాలు సృష్టించినట్టే. వారికి నెలసరి వచ్చే జీతం మీదనే ఆధారపడే ఆ చిరుద్యోగుల్లో ఎందుకు తారతమ్య బేధాలు సృష్టిస్తున్నారో ఆ దుర్గమ్మకే ఎరుక. గత మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోగా ఇపుడు ఇపుడు విధులకు పిలవడం లేదని వాపోతూ జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేష్ ద్వారా జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేశారు. పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం కార్పొరేషన్ ప్రారంభించామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ తరహా సిబ్బంది వివరాలను అరకొరగా ఎందుకు కార్పొరేషన్ కు పంపిస్తున్నారని ఆలయ అధికారులను ప్రశ్నించారు. ఈ లాక్ డౌన్ కాలంలో ఉద్యోగులకు జీతాలు మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని చెప్పిన ప్రభుత్వమే ఇపుడు ఈ ఉద్యోగులను పట్టించుకోకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించాలని మరియు వారి వివరాలు సంబధిత కార్పొరేషన్లో నమోదు చేసి ఉపాధి కల్పించాలని పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందించనున్న జనసేన

తెలంగాణ ( జనస్వరం ) : తెలంగాణలో దాదాపుగా 6 లక్షల తెల్ల రేషన్ కార్డులు పెండింగ్ లో ఉండడంతో లబ్ధిదారులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని జనసేన దృష్టికి తీసుకురాగా ప్రభుత్వాన్ని మేల్కొనేలా చేసేలా జనసేన ఒక వ్యూహ రచన చేసింది. కొత్త రేషన్ కార్డులు అందజేయాలని కోరుతూ 13-07-2020 న రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేయాలని జనసేన పార్టీ నిర్ణయించుకుందని తెలంగాణ రాష్ట్ర నాయకులు శ్రీ నేమూరి శంకర్ గౌడ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల్లో వినతి పత్రం అందించి విజయవంతం చేయాలని జనసైనికులను కోరారు. తెలంగాణలో ఏ సమస్య వచ్చిన జనసేన పార్టీ పోరాడటానికి ముందుంటుందని శ్రీ నేమూరి శంకర్ గారు అన్నారు.

## చాతుర్మాస్య దీక్షలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు

( మెదటి పేజీ తరువాయి )

శ్రీ పవన్ కళ్యాణ్ గారు గత రెండు శతాబ్దాల నుంచి ఈ చాతుర్మాస్య దీక్షను అనుసరిస్తున్నారు. దీక్ష్యా కాలంలో నిర్దేశించిన ఆచార వ్యవహారాల ప్రకారం పూజతో రోజును మొదలపెట్టి, ఆరోజు సంధ్యాకాలం దాటిన తర్వాత ఒక పూట మాత్రమే కొద్దిగా పండ్లు మరియు సాత్వికాహారం తీసుకుంటారు. ఈ కరోనా విపత్కర సమయంలో కుల వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారు, ఉపాధి పనులను నమ్ముకొని ఉన్నవారు, చిరు వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు ఇలా అనేక మంది ఉపాధి కోల్పోయారు. వారు వెంటనే శారీరక, ఆర్థిక, మానసిక, ఆరోగ్యం అందించాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ ఈసారి ఈ దీక్ష్యను చేపడుతున్నట్లు పవన్ కళ్యాణ్ గారు చెప్పారు.

## ఇసుక మాఫియాను ప్రోత్సహించిన ప్రస్తుత, గత ప్రభుత్వాలు... జనసేన మన నుడి ~ మన నది ద్వారా పరిరక్షించుకుందాం. ~ బొలిశెట్టి సత్య నారాయణ



న్యూస్ ( జనస్వరం ) : గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటి వరకూ ఎన్నడూ లేనివిధంగా ఇసుక మాఫియా జరగడం మన కళ్ల ముందే చూస్తున్నాం. ఈ ఇసుక అక్రమ రవాణా వల్ల కొన్ని లక్షల మంది జీవనోపాధి లేకుండా నిరాశ్రయులుగా జీవించడం చూశాం. ఒకనొక సందర్భంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మేలుకొల్పేందుకు ఒక లాంగ్ మార్చ్ చేయడం జరిగింది. ఆ కొన్ని రోజులే మాత్రమే అక్రమ రవాణా కట్టడి చేసినా తరువాత షరా మామూలే అయిపోయింది. నదులు అట్టడికిపోతున్నా, భవన కార్మికుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వాలు ఏమి తెలియనట్టు చూస్తోంది. రాజోలు, అంతర్వేది మరియు తూర్పు గోదావరి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని పర్యావరణవేత్త, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య నారాయణ గారు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబించిన కొత్త ఇసుక విధానం రాజకీయ తుఫానుకు దారితీసిందని చెప్పారు. కృష్ణ, గోదావరి నదుల్లో యాంత్రిక తవ్వకాల నిషేధ ఉత్తర్వులున్నా గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారు, ప్రస్తుత ప్రభుత్వంలో జగన్ గారు కోర్టు ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవట్లేదని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో, ప్రధానంగా తూర్పు గోదావరిలో అక్రమ ఇసుక తవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) జగన్ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వడంలో మనం పర్యావరణాన్ని ఎంత దెబ్బ తీస్తున్నామో అర్థం అవుతోంది. ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకోవడానికి ప్రయత్నించిన క్షణం, అమ్మకాలు ఐదు నిమిషాల్లో ముగుస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని, అందుకే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మన నుడి మన నది ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించి పర్యావరణ పరిరక్షణను, నదులను కాపాడుకుంటామని శ్రీ బొలిశెట్టి సత్య నారాయణ గారు చెప్పారు.

## కాంట్రాక్ట్ & అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలి




విశాఖపట్నం ( జనస్వరం ) : ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ & అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జనసేన భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్లను కలిసారు. ప్రభుత్వం ప్రస్తుతం 13% వైన్ షాప్స్ మూసివేయడం జరిగింది. ఈ చర్య వల్ల సుమారు 2000 మంది ఉద్యోగాన్ని కోల్పోయారు. ఈ మధ్య ప్రభుత్వం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగాల్లో వారికి చోటు కల్పించేలా డిమాండ్ చేయాలి అని సందీప్ పంచకర్లకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందించారు. ఈ మధ్య ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వలన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడుతున్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా వారికి చట్టబద్ధంగా ఉద్యోగ కల్పన ఉంచాలని సందీప్ పంచకర్ల గారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేలా చేస్తానని జనసేన నాయకులు సందీప్ పంచకర్ల గారు హామీ ఇచ్చారు.

## నిరాశ్రయులైన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి - పోతిన మహేష్

విజయవాడ ( జనస్వరం ) : విజయవాడలోని సొరంగం దగ్గర ఉన్న కొండ బడి ప్రాంతంలో రిటైనింగ్ వాల్ కూలిపోయినందువలన నిరాశ్రయులయిన కుటుంబాలను జనసేన పార్టీ స్థానిక కార్పొరేటర్ అభ్యర్థి బొమ్ము గోవింద్, లక్ష్మి రాంబాబు దంపతులతో కలిసి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. వారిని అన్ని వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే ఎమ్మార్వో గారితో మాట్లాడినారు. ఎమ్మార్వో గారు వీలైనంత త్వరగా వారికి ప్రభుత్వం తరుపున సహకారం అందజేస్తామని స్పందించారు. మహేష్ గారి సూచనతో బొమ్ము రాంబాబు గారు నిరాశ కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడంతో పాటు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రూ.10 లకే వైద్యం అందిస్తున్న యువ వైద్యులు

కడప ( జనస్వరం ) : వైద్య రంగాన్ని కూడా వ్యాపార రంగంగా సాగుతున్న రోజులివి. ఈ రోజుల్లో అతి తక్కువ ధరకు ఫీజు తీసుకొని వైద్యం చేసే వైద్యులు చాలా అరుదుగా ఉంటారు . విజయవాడలో పుట్టి పెరిగి , కడపలో విద్యాభ్యాసం సాగించిన డా. నూరి పరి గారు కడపలోనే ఒక చిన్న ఆసుపత్రిని ప్రారంభించి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా పేదలకు అతి తక్కువ ధర కేవలం రూ. 10కు వైద్యం అందిస్తున్నారు. ‘ మానవ సేవే మాధవ సేవ ’ అని నమ్మిన డా. నూరి పరి గారు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవ చేయడం చాలా సంతృప్తినిస్తోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఉచిత వైద్యమే తన ఆశయం అని చెప్పారు. కమలాపురం జనసైనికులు నూరి పరి గారు చేస్తున్న సేవకు గాను మంచి మనసుతో సన్మానించడం జరిగింది.



## జనసేన ప్రెస్ నోట్స్

### ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించాలి.

ఈ కరోనా విపత్కర సమయంలో స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకున్న వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇపుడు వారి జీవిత గమనం ప్రశ్నార్థకంగా మారింది. ఈ లాక్ డౌన్ సమయంలో వివాహాది శుభకార్యములు ఉన్న మంచి రోజులు అయిపోయాయి. ఫోటో, వీడియోగ్రఫి వృత్తిని ఎంచుకున్న వారికి డబ్బులు సంపాదించుకునే రోజుల్లోనే షాపులు మూతపడ్డాయి. ఈ పరిణామంతో తాము ఆదాయం చేకూర్చుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ఏపీ ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విపత్కర పరిస్థితిలో 25 మంది చనిపోయారని, అందులో కొందరు ఆత్మహత్య చేసుకొంటే మరికొందరు మానసిక ఒత్తిడికి గురయ్యి గుండెపోటుతో చనిపోయారని అసోసియేషన్ సభ్యులు పవన్ కళ్యాణ్ గారికి వివరించారు.

ఈ కష్టకాలంలో ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు భరోసా కల్పించేలా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం చేయాలని పవన్ కళ్యాణ్ గారు కోరారు. ఈ రంగంలో ఉన్న వారికి ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు అందించడంతో పాటుగా ఋణ అదుపాయం కల్పిస్తే స్వయం ఉపాధితో జీవిస్తున్న వారికి భవిష్యత్తు పైన ఆశలు కలుగుతాయని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### కొత్త జిల్లాకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు నిర్ణయించాలి.

బ్రిటీషు వారితో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను ఈ తెలుగు నేల ఎన్నటికీ మరువదు. మన్యం ప్రజల కష్టాలను, వారు ఎదుర్కొంటున్న వేధింపులను చూచి చలించిపోయిన అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ఎంచుకొని, బ్రిటీషర్లను ముప్పతిప్పలు పెట్టిన అల్లూరి సీతారామరాజు చివరకు వారి చేతిలో తూటాలకు బలై తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ( జూలై 4 న ) ఆ మహానీయున్ని మనస్ఫూర్తిగా స్మరించుకొంటూ జనసేన పార్టీ తరపున అంజలి ఘటించారు. ఆ సాహసి పోరునీ... పంథాను నాటి కొందరు నాయకులు, కొన్ని పత్రికలు హర్షించకపోయినా ఆయన వేసిన బాట పీడిత ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం జిల్లాలు పెంచే యోచనలో ఉన్నది కావున ఒక జిల్లాకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే తను జన్మించిన పాండ్రంగి గ్రామాన్ని ఒక సందర్శనీయ ప్రాంతంగా చేయాలని కోరారు.

### కాపు నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

వెనుకబడిన కాపు రిజర్వేషన్లను మళ్ళీ పునరుద్ధరించాలని చేస్తున్న పోరాటాలను గత ప్రభుత్వం అణగదొక్కి, వారికి కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కొంతవరకు ఆ ఉద్యమాన్ని ఆపగలిగారు. ఇపుడు ఉన్న ప్రభుత్వం మరింత ముందుకు అడుగు వేసి ఏ పథకం పెట్టినా అది కాపు జాతిని ఉద్ధరించడానికే అన్నట్టు చేస్తోంది. గత ప్రభుత్వం ఏటా కాపు కార్పొరేషన్ కి రూ. 1000 కోట్లు కేటాయిస్తామని చెప్పి, తమ చిత్త శుద్ధిని నిరూపించలేకపోయింది. ప్రస్తుతం ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్లో కాపు కార్పొరేషన్ కు రూ. 2000 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. కాపుల కోసం వివిధ పథకాల ద్వారా గత 13 నెలల కాలంలో 23 లక్షల మంది కాపుల కోసం రూ.4700 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారు. ఈ లెక్కలు అంత సమంజసమైనవి కాదని పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. పైగా ఎక్కువ నిధులు ఒకే కులానికే చెందుతున్నాయి అని ప్రచారం చేయడం వల్ల కులాల మధ్య విద్వేషాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసలు కాపు కార్పొరేషన్ కు ఇంతవరకు ఏ ఏ బడ్జెట్లో ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వాన్ని కోరారు. కాపు నేస్తం పథకానికి అర్హులుగా కేవలం 2.35 లక్షల మందినే గుర్తించడంలో పలు సందేహాలు ఉన్నాయని చెప్పారు. కాపులకు ప్రత్యేకంగా ఇస్తున్న నిధుల వివరాలను సమగ్రంగా బహిర్గతం చేయాలని కోరారు. అదే విధంగా కాపు కార్పొరేషన్ కాకుండా ఇతర కులాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు కేటాయించిన నిధుల వివరాలు, ఖర్చు చేసిన వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. కాపు రిజర్వేషన్ నేపథ్యంలో పుట్టినదే కాపు కార్పొరేషన్. అటువంటి కాపు రిజర్వేషన్ గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కాపు ప్రజాప్రతినిధులు పూర్తిగా మరుగున వేశారని పవన్ కళ్యాణ్ గారు చెప్పుకొచ్చారు.

### పరవాడ ఫార్మా సిటీలో దుర్ఘటన బాధాకరం

విశాఖపట్నం జిల్లా పరవాడ ఫార్మా సిటీలోఉన్న సాయినార్ లైఫ్ సైన్సెస్ సంస్థలో విషవాయువులు విడుదల అయ్యి ఇద్దరు మృతి చెంది, ఐదుగురు అస్వస్థకు గురయ్యారని తెలిసి జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ గారు జనసేన తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎల్జీ పాలిమర్స్ ఘటన మరువక ముందే ఈ ఘటన జరగడం బాధాకరం అన్నారు. నిబంధనలు పాటించకుండా ఉద్యోగులు, సమీప ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరిగే ఈ తరహా ప్రమాదాలపై ఒక కమిటీతో విచారణ చేయాలని మరియు మృతుల కుటుంబాలకు ఆమోదయోగ్యమైన పరిహారం ఇవ్వాలని కోరారు




### రాజకీయాల్లో జనసేన తీసుకొచ్చిన మార్పు లు...

1) యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత.
2) జీరో బడ్జెట్ పాలిటిక్స్.
3) రాజకీయాల్లోకి మేధావులు.
4) రాజకీయాలకు అతీతంగా సమస్యలపై పోరాడే నవ రాజకీయం.
5) ప్రజల్లో ప్రశ్నించే తత్వం తీసుకురావడం.
6) పారదర్శకతతో అభ్యర్థుల ఎంపిక.

#JSPForNewAgePolitics

### బాధాతప్త హృదయంతో అమర జవాన్ కు నివాళి

న్యూస్ ( జనస్వరం) : జమ్మూ కాశ్మీర్ లో తీవ్రవాదుల దాడిలో తెలంగాణ బిడ్డ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. పెద్దిపల్లి జిల్లా నాగారం గ్రామానికి చెందిన శ్రీ శాలిగం శ్రీనివాస్ (28) దేశం మీద ప్రేమతో ఏడేళ్ళ క్రితం ఇండియన్ ఆర్మీలో చేరి ఇపుడు అమరజీవి కావడం బాధాకరం. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస్ కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకున్న జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చాలా బాధపడ్డారు. రెండు సంవత్సరాల క్రితమే వివాహం కాగా భార్య, తల్లితండ్రులు, తమ్ముడు ఉన్నారు. శ్రీనివాస్ తమ్ముడు ఇండియన్ ఆర్మీలో చేరడం కోసం తమ్ముడు పశువుల కాపరిగా, తాపీ కార్మికునిగా కష్టపడ్డారు. శ్రీనివాస్ మరణంతో దేశం ధైర్య సాహసాలు గల ఒక జవానును కోల్పోయింది. అందివచ్చిన కొడుకు భారత మాత ఒడిలో సేద తీరగా ఇపుడు ఆ నిరుపేద కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ తరుపున నివాళులు అర్పిస్తూ, శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని, తగిన సహాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు విజ్ఞప్తి చేశారు.

### దుబాయి నుంచి జనసేన ప్రత్యేక విమానం

( మొదటి పేజీ తరువాయి )

" జనసేన సేవా సమితి, కువైట్ " సభ్యులు రామచంద్ర నాయక్, అంజన్ కుమార్, శ్రీకాంత్, ధనుంజయ, శ్రీనివాసులు చొరవ తీసుకొని కువైట్ లో చిక్కుకున్న తెలుగువారిని స్వదేశానికి తీసుకురావడంలో వారి సహకారాన్ని అందించారు. వీరికి పవన్ కళ్యాణ్ గారు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసైనిక్ పంచ్

- కేతంరెడ్డి వినోద్ రెడ్డి జనసేన నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి

• మహాభారతంలో దుర్యోధనుడికి తండ్రి ధృతరాష్ట్రుడు విదురుడు లాంటి నీతిమంతుణ్ణి ప్రక్కన పెట్టుకుని పరిపాలన చేయమంటే శకునిని పెట్టుకుని రాజ్యాన్ని నాశనం చేసాడు. అదే ఇప్పుడు APలో రిపీట్. దుర్యోధనుడి పాత్రలో జగన్ రెడ్డి, శకుని పాత్రలో విజయసాయిరెడ్డి ఉన్నారంతే...

• ఏపీలో వైసీపీ నేతృత్వంలో BootLegger Mafia తయారైపోయింది. బూట్ లెగ్గర్ అంటే లిక్కర్ తక్కువగా దొరికే చోట కొని ఇక్కడకు తెచ్చి 2, 3 రెట్ల అధిక ధరలకు బ్లాక్ లో అమ్మడం. క్రికెట్ బెట్టింగ్ లు లేక ఖాళీగా ఉండే వారు ఈరోజు రాష్ట్రంలో ఈ మాఫియాలో భాగం అయిపోయిఉన్నారు.

• ఐదేళ్ళ తర్వాత ఇప్పుడిచ్చే భూములు అమ్ముకోవచ్చు అంటూ పేదలకు భూపంపిణీ ఏపీలో ఏదైతే జరగబోతుందో భవిష్యత్తులో పెద్ద స్కామ్ గా మారనుంది. ఒక్కో ఎమ్మెల్యే 50 కోట్ల పైన అక్రమంగా సంపాదించుకునే పథకం ఇది.

• కేంద్రప్రభుత్వ నిధులతో కట్టిన హౌస్ ఫర్ ఆల్ ఇళ్ళను ప్రజలకు ఎందుకు ఇవ్వట్లేదు? గత టీడీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులు తమ వాటా క్రింద కొన్ని ఇళ్ళకు 50వేల రూపాయలు, లక్ష రూపాయలు కట్టారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఆ ఇళ్ళను ఇవ్వకపోగా వారు కట్టిన డబ్బుకి కూడా సమాధానం చెప్పట్లేదు.

• మంత్రి అనిల్ కుమార్ యాదవ్ గారు నెల్లూరు నగరంలో ఏ మార్కెట్ ని అమ్మొచ్చు, ఏ స్థలాన్ని అమ్మొచ్చు, ఏ బస్టాండ్ ను అమ్మొచ్చు అంటూ తిరుగుతున్నారు కానీ జిల్లాలో బ్యారేజీల నిర్మాణం పూర్తి చేయడం గురించి ఆలోచన లేకపోవడం శోచనీయం అని చర్చించడం జరిగింది.

• మహాభారతంలో కౌరవులు (100+1) కాగా ఏపీలో కౌరవులున్నర (150+1) ఉన్నారు. దుర్యోధనుని పాత్ర జగన్ రెడ్డి గారిది, శకుని పాత్ర విసారె గారిది. దగా పడుతున్న ఏపీని శ్రీకృష్ణునిలా నరేంద్రమోది గారు, అర్జునిలా పవన్ కళ్యాణ్ గారు కాపాడేందుకు ఉన్నారనేది ఊరటనిచ్చే అంశం.

### పవన్ కళ్యాణ్ ట్విట్టర్ ఖాతాకు 40 లక్షల మంది ఫోలోవర్స్ దాటిన వైనం




న్యూస్ ( జనస్వరం) : ఈ లాక్ డౌన్ సమయంలో బయటకి వచ్చి ప్రెస్ మీట్ పెట్టడానికి లేకపోవడంతో ఈ మధ్య పవన్ కళ్యాణ్ గారు తన వాణిని ట్విట్టర్ లో బలంగా వినిపిస్తున్నారు. అతి కొద్దిరోజుల్లోనే 40 లక్షల ఫాలోవర్స్ పెరిగారు. గత కొద్దిరోజుల కిందటే జనసేన పార్టీ ట్విట్టర్ ఖాతాకు 10 లక్షల ఫాలోవర్స్ పెరిగారు.

## మనలో ఒకరు మనందరి సాయం కోసం ఎదురుచూపు




న్యూస్ ( జనస్వరం ) : జీవితం అంటే తల్లి గర్భ సంచిలో నుంచి పుట్టి, పుడమి గర్భ సంచిలోకి వెళ్లడమే అనుకుంటారు. కానీ, మనం తీసుకునే మెదటి శ్వాస నుంచి మనం వదిలే చివరి నిశ్వాస వరకూ సాగించే గమన ప్రయాణమే జీవితం. మనకు తెలియకుండానే మనం ఈ భూ ప్రపంచంలో జీవిస్తున్నాం. కానీ మనం జీవించాల్సింది మన కోసం కాదు మనందరి కోసం అనే జీవిత సత్యాన్ని తెలుసుకునేలోపు మన జీవితం వ్యర్థం అయ్యింటుంది. జీవిత సంపాదన ధ్యేయంగా బతికేస్తున్నా మనం, మన చుట్టూ ఉన్న వ్యక్తుల గురించి కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది. అయితే నువ్వు, నేను బతుకుతున్న ఈ సమాజంలో మనకన్నా దారుణంగా జీవిస్తున్న బతుకులెందరో. అలాంటి వారికి కాస్తాయిన సహాయం చేసి మన సహృదతను చాటుకుందాం. మనలో ఒకరు.. మనందరి కోసం సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. మరి చేద్దామా???

కర్నూల్ జిల్లా, దేవనకొండ మండలం, కరివేముల గ్రామంలో వెంకటేశ్వర్లు, లక్ష్మి వృత్తిరీత్యా వ్యవసాయ కూలీదారులు. కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తూ తమ కుమారుడు వన్నూరప్ప తమలా కష్టపడకూడదని ఇంజినీరింగ్ చదివించారు. వన్నూరప్ప కూడా తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని చదువులో బాగా రాణించేవాడు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలో చదువుతున్న వన్నూరప్ప తమ తల్లిదండ్రులను కష్టపెట్టకూడదని, మంచి ఉద్యోగం చేయాలని కలలు కన్నాడు. తమ తల్లిదండ్రులు కూడా చేతికి ఎదిగిన కొడుకు మమ్మల్ని ఇక నుంచి బాగా చూసుకుంటాడని ఆశపడ్డారు.కానీకాలంఎప్పుడూఒకేలాఉండదు. మనకు నచ్చినట్టు జీవితం అసలు ఉండదేమో.. కాలం కాటు వేయడం కొన్ని సార్లు జీవితం అధోగతి అవ్వడం చూస్తుంటాము. అలాంటి దుర్భర జీవిత కాలమే వన్నూరప్ప జీవితంలోకి ప్రవేశించింది. కాలం వక్రీకరించడంతో, విధివశాత్తూ తనని ఆటో ప్రమాదం తన జీవితాన్ని ఆవిరి చేసింది. ఈ ఆటో ప్రమాదంలో తన వెన్నెముక బాగా దెబ్బతిన్నది. బతకాలన్న ఆశ కొడుకుది. బతికించుకోవాలనుకుంటున్న ఆశయం తల్లిదండ్రులది. తమ కన్న కొడుకుని కాపాడుకోవడానికి ఉన్న 2 ఎకరాలు తాకట్టు పెట్టారు. తెలిసిన చోటల్లా అప్పు చేశారు. అప్పటికే 10 లక్షలు అప్పు చేశారు. కర్నూలు, హైదరాబాదు ఆసుపత్రిలలో చూపించిన ఫలితం లేదు. ఆపరేషన్ చేస్తే కాస్త మెరుగు అవ్వచ్చని వైద్యులు చెప్పారు. అప్పటికే తమకు మించిన అప్పులుచేసిమరింతఆర్థికబాధలోపడిపోయారు. కలలు కన్న కొడుకు మంచానికే పరిమితం అయ్యాడు. తన కనీస అవసరాల కోసం ఇతరుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. తల్లిదండ్రులే తమ కన్న కొడుకుకు సపర్యలు చేస్తున్నారు. ఒకప్పుడు మనలా ఆడుతూ, పాడుతూ తిరిగే వన్నూరప్ప మన కళ్ళముందే మంచానికే పరిమితం అయ్యాడు. తన మందుల నిమిత్తం నెలకు 10 వేల రూపాయలు ఖర్చుఅవుతోంది. అప్పటికే చేసిన అప్పులు తీర్చాలని ఒత్తిళ్ళు ఒకవైపు, తమ బిడ్డకు మళ్ళీ పునర్జన్మ తీసుకురావాలని తల్లిదండ్రుల తాపత్రయం ఒకవైపు. మానవ రూపంలో ఉన్న దేవుళ్ళు తమ బిడ్డను ఆదుకోవాలని ఎదురుచూస్తున్న ఆ మాతృమూర్తులకు మన వంతు సహాయం చేద్దాం. మనలో ఒకడు అయినా మన వన్నూరప్పను మనలాగా బ్రతికించుకుందాం. మనం చేసే చిన్న సాయమైనా ఒకరి జీవితం కోసం ఖర్చు చేద్దాం. మనలో చాలామంది వృధా ఖర్చులు చేస్తుంటాం. ఆ ఖర్చుల డబ్బులే ఒకరి ప్రాణం కోసం ఖర్చు పెట్టి కనిపించే దేవుళ్ళు మీరే ఎందుకు కాకూడదు... ఈ సమాజంలో మనిషి బతకడం గొప్ప కాదు., సాటి మనిషిని బతికించడం గొప్ప....

మన వన్నూరప్పను బతికించే, కనిపించే దేవుళ్ళు ఈ కింది అకౌంట్లకు మీ సహాకారాన్ని అందించి తన ప్రాణానికి బలం చేకూర్చండి.

B. Vannurappa
A/c number : 34229838702
IFSC : SBIN0002743
Bank: SBI
UPI : 9603864433

" తోటి సోదరుల మంచి కోసం కష్టించని జీవితం మానవుడికి జీవితమే కాదు "

## COVID – 19 పేషెంట్లకు అండగా నిలుస్తున్న జనసైనిక టీం

న్యూస్ ( జనస్వరం ) : ప్రస్తుతం ప్రపంచం మొత్తం కరోనా బారిన పడి అనారోగ్యపాలైంది. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా ఒక్కోసారి మనకు తెలియకుండా మనకు కరోనా వైరస్ దాపురించి ఉండొచ్చు. అపుడు మనకు కరోనా వైరస్ లక్షణాలు ఉండి ఉంటే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్ళి కరోనా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం. కానీ, కొందరికి కరోనా వైరస్ యొక్క లక్షణాలు ఉన్నప్పటికి ఆసుపత్రికి వెళ్లడానికి భయపడుతున్నారు. అంతే కాకుండా తీవ్ర మానసిక ఆందోళనకు గురి అవుతున్నారు. మరి కొందరికి కరోనా వైరస్ లక్షణాలు ఉన్నప్పటికి ఆసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేసుకోవడానికి తగిన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నవారు మరి కొందరు. ఇలాంటి కరోనా లక్షణాలు ఉన్న బాధితులను ఆదుకోవడానికి తమ వంతు ప్రయత్నంగా జనసైనికులు హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. డాక్టర్లతో కాల్ చేసి మీ కలిగే కరోనా వైరస్ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. మీ ఇంటి దగ్గర నుండి ఆసుపత్రికి తీసుకెళ్లడానికి తగిన సహాయ సహకార్యాలు అందిస్తారు. ఈ కరోనా హెల్ప్ డెస్క్ తెలుగు డైరెక్టర్ సాయి రాజేష్ ఆద్వర్యంలో జనసైనికుల సహాయంతో నడుస్తోంది. మీరు కూడా ఏమైనా హెల్ప్ కావాలి అంటే ట్విట్టర్ నందు మరియు కాల్స్ చేయవచ్చు.

గమనిక : ట్విట్టర్ లో మీ సమస్యను ఈ కింద ఉన్న ట్యాగ్ తో ఖచ్చితంగా పోస్ట్ వేయండి.

#COVID19APHELP
#COVID19TSHELP

జగదీప్ గారు :
( 7AM to 10AM )
మొబైల్ నెంబర్ : 9059296771
ట్విట్టర్ ఐడి : @jagadeep01

అజయ్ గారు
( 7AM to 10AM )
మొబైల్ నెంబర్ : 9912533450
ట్విట్టర్ ఐడి : @urscoolajay

రఘు గారు
( 11AM to PM ) & ( 4PM to 8PM )
మొబైల్ నెంబర్ : 9553922111
ట్విట్టర్ ఐడి : @raghu_adapa

రుష్యేంద్ర గారు
( 11AM to 3AM )
మొబైల్ నెంబర్ : +46728863210
ట్విట్టర్ ఐడి : @rushyendrab

కులదీప్ గారు
( 7AM to 9AM )
మొబైల్ నెంబర్ : 7675828281
ట్విట్టర్ ఐడి : @Nationfirst28

కరుణ్ గారు
( 1PM to 4PM )
మొబైల్ నెంబర్ : 8978785628
ట్విట్టర్ ఐడి : @itsmekarun

కృప గారు :
( 8AM to 12AM ) & ( 8AM to 12AM)
మొబైల్ నెంబర్ : 7093570790
ట్విట్టర్ ఐడి : @MMR278_JSP

ఇంకా మీకు ఏమైనా పూర్తి సమాచారం కావాలంటే @sairazesh @Drpulmo @TylerDurden_ వీరిని ట్విట్టర్ లో సంప్రదించవచ్చు.

జన స్వరం
పాతికేళ్ళ భవిష్యత్తు కోసం ...
www. Janaswaram.com

## ఇంటి దగ్గరే కరోనా పరీక్షలు చేయించుకోవాలి అని అనుకుంటున్నారా ?

అమరావతి ( జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకి కరోనా కేసులు ఎక్కువ అవుతుండడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నప్పటికి కేసుల సంఖ్య ఏమాత్రం తగ్గట్లేదు. కరోనా లక్షణాలు ఉన్న బాధితులు కూడా ఆసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకోవడానికి భయపడుతున్నారు. చాలా వరకూ ప్రజలు కరోనా లక్షణాలు ఉన్నప్పటికి మానసిక ఆందోళనకు గురవుతూ ఆసుపత్రికి వెళ్లడానికి భయపడుతున్నారు. ఇలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక మంచి అవకాశాన్ని కల్పించింది. అంతార్జాలంలో మీ వివరాలను నమోదు చేస్తే, సంబంధిత అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి శాంపిల్స్ సేకరిస్తారు. శాంపిల్స్ ఫలితాలు వచ్చిన తరువాత మీకు మెస్సెజ్ పంపడం జరుగుతుంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తిగా ఉచితం. కింద ఉన్న లింక్ ను అంతర్జాలంలో ఉపయోగించి ప్రభుత్వ కరోనా పరీక్షల సేవలను పొందవచ్చు.

https://covid-andhrapradesh.verahealthcare.com/person/register

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900
janaswaramnews@gmail.com